

భీమ్‌గల్ లో చీరలను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత



మెండోరాలో చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుకన్య, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి



బాల్కొండలో చీరలను అందజేస్తున్న ఎంపీపీ లావణ్యా లింగాగౌడ్

# బతుకమ్మ చీరల పంపిణీ



ధర్పల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 5: బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు గురువారం పంపిణీ చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి చీరలను పంపిణీ చేశారు. వేల్పూర్‌లో ఎంపీపీ బీమా జమున, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో కరుణాకర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నాగధర్, ఆర్టీఏ సభ్యులు రేగుల్ల రాములు, మోతె రాజేశ్వర్ చీరలను పంపిణీ చేశారు. భీమ్‌గల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలతా సురేందర్, వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లతో కలిసి చీరలను పంపిణీ చేశారు. భీమ్‌గల్ మండలంలోని బాబాపూర్‌లో ఎంపీపీ ఆర్మూర్ మహేశ్, జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, బాల్కొండలో ఎంపీపీ లావణ్యా లింగాగౌడ్, జడ్పీటీసీ లావణ్యా వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

ఏర్గట్ల మండల కేంద్రంలో ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణనందం అధికారులతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మోర్తాడ్ మండలం దోన్‌పాల్ గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ పర్సదేవన్న, ఉపసర్పంచ్ రమేశ్ పంపిణీ చేశారు. ముప్కాల్‌లో ఎంపీపీ సామ పద్మా వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. రెంజల్‌లో సర్పంచ్ రమేశ్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు చీరల పంపిణీని ప్రారంభించారు. మెండోరాలో ఎంపీపీ బురుకల సుకన్యా కమాలాకర్, డీసీసీబీ డైరెక్టర్ నాగంపేట్ శేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు.

డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో సర్పంచ్ గడ్డం రాధాకృష్ణారెడ్డి, జక్రాన్‌పల్లిలో ఎంపీపీ కుంచాల విమలా రాజు, రూరల్ మండలంలోని గుండారం, కేశాపూర్‌లో జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్ రావు, కేశాపూర్, మంచిప్పలో సర్పంచులు వనితా సుభాష్, సిద్ధార్థ పంపిణీ చేశారు. చందూర్ మండలకేంద్రంతోపాటు ఘన్‌పూర్‌లో ఎంపీపీ లావణ్యారాంరెడ్డి, ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లిలో సర్పంచ్ గుర్రపు నరేశ్ చీరలను పంపిణీ చేశారు.



జక్రాన్‌పల్లిలో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కుంచాల విమలారాజు



చందూర్‌లో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి



వేల్పూర్‌లో బతుకమ్మ చీరలను అందజేస్తున్న ఎంపీపీ జమున, అధికారులు

## 'కానిస్టేబుల్' ఫలితాల్లో జిల్లా యువకుల సత్తా..

రుద్రూర్/ వర్ని/ జక్రాన్‌పల్లి, అక్టోబర్ 5 : రాష్ట్రప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో జిల్లాలోని వివిధ మండలాల యువత సత్తాచాటారు. యువకులు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించడంపై గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రుద్రూర్ మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన 12 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. రాయకూర్ గ్రామానికి చెందిన కుర్మ రమేశ్ ఏఆర్ కానిస్టేబుల్‌గా, అదేగ్రామానికి చెందిన గోపాల్, నాగేశ్, కొప్పు లావణ్య కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. నక్క సునీల్ (చిక్కడ్‌పల్లి), సచిన్ (బొప్పాపూర్), లతీఫ్ (సులేమాన్‌నగర్), రెంజర్ల శ్రీకాంత్, పట్టెపు రమేశ్ (అంబం), మోత్కూరి గౌతమి, దుర్గ శ్రీనివాస్, సందుల ప్రశాంత్ (రుద్రూర్) కానిస్టేబుళ్లుగా ఉద్యోగాలు సాధించారు. సదరు యువతీ యువకులను నాయకులు అభినందించి సన్మానించారు. ఇందులో దుర్గ శ్రీనివాస్, సందుల ప్రశాంత్ రుద్రూర్‌లో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన పీబీఆర్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారు. వర్ని మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన బర్దావల్ నెహ్రూ, బామన్ గోపాల్, బర్దావల్ బంతీలాల్, తిత్రియ జైల్ సింగ్, బర్దావల్ సునీల్, మంజ గబ్బర్‌సింగ్ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. జక్రాన్‌పల్లి మండలంలోని కొలిప్యాక్‌కు చెందిన బి.శృతిగౌడ్ కానిస్టేబుల్ కొలువు సాధించింది.

**సిరికొండ మండలానికి చెందిన 40 మందికి..**

సిరికొండ, అక్టోబర్ 5 : సిరికొండ మండలానికి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో పోలీసు ఉద్యోగాలను సాధించారు. మండలంలోని రావుట్ల గ్రామానికి చెందిన సుమారు 9 మంది, మైలారం నుంచి ఇద్దరు, చీమన్‌పల్లి, పందిమడుగు, తాటిపల్లి గ్రామాల నుంచి 16 మంది ఉద్యోగాలు సాధించారు. కొండాపూర్, తూంపల్లి, పోత్నూర్, పెద్దవాల్గోట్, సిరికొండ, కొండూర్ గ్రామాల నుంచి 13 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. దీంతో యువకుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## యువకులకు క్రికెట్ కిట్ల పంపిణీ



సిరికొండలో స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న ధర్పల్లి జడ్పీటీసీ జగన్

నిజామాబాద్ రూరల్/ సిరికొండ/ జక్రాన్‌పల్లి, అక్టోబర్ 5 : పలు మండలాలు, గ్రామాలకు చెందిన యువకులకు ప్రభుత్వం సరఫరా చేసిన స్పోర్ట్స్ కిట్లను ప్రజాప్రతినిధులు గురువారం పంపిణీ చేశారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో ఆయా మండలాలు, గ్రామాలకు చెందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. జక్రాన్‌పల్లిలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువతకు స్పోర్ట్స్ కిట్లను ఎంపీపీ కుంచాల విమలారాజు పంపిణీ చేశారు.

## ఆలయాల్లో నిత్యం దీపారాధన చేయాలి

శక్కర్‌నగర్, అక్టోబర్ 5: ప్రతి వ్యక్తి నిత్యం కొంత సమయాన్ని దైవనామ స్మరణకు కేటాయించాలని ఎడపల్లి శ్రీరామమఠం వంశజులు, చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకుడు శ్రీరామదాసీ సురేశ్ ఆత్మారాం మహరాజ్ అన్నారు. బోధన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ దివ్యసంజీవని ఆంజనేయస్వామి ఆలయంలో పలు ఆలయాలకు దీపారాధన కోసం నూనెను గురువారం పంపిణీ చేశారు. ఆలయ అర్చకుడు అభిషేక్ శర్మ, పలు ఆలయాల నిర్వాహకులు, కమిటీ ప్రతిధులు పాల్గొన్నారు.

## గంగ పుత్ర సంఘాలు ఆర్థికంగా ఎదిగాలి

రెంజల్, అక్టోబర్ 5: గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగేలా రాష్ట్రప్రభుత్వం చేయూతనందిస్తున్నదని రెంజల్ సర్పంచ్ రమేశ్‌కుమార్ అన్నారు. మండలంలోని 30 చెరువులకు 14 లక్షల ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ రజిని, సర్పంచ్ రమేశ్‌కుమార్‌తో గురువారం ప్రారంభించారు. మత్స్యశాఖ సంయుక్త డైరెక్టర్ రాజనర్సయ్య, ఎంపీడీవో శంకర్, మైనార్టీ జిల్లా నాయకుడు రఫీక్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, గంగపుత్రులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ గల్లంతు విషాదాంతం

- రేపు సాయంత్రం లేదా ఎల్లుండి కుమ్మన్‌పల్లికి రానున్న జవాన్ భౌతికకాయం
- సైనికలాంఛనాలతో జరుగనున్న అంత్యక్రియలు

బోధన్, అక్టోబర్ 5: సిక్కిం రాష్ట్రంలోని తీస్తా నదికి ఆకస్మికంగా వచ్చిన వరదలో కొట్టుకుపోయిన ఆర్మీ జవాన్ లాన్స్‌నాయక్ నీరడి గంగాప్రసాద్ (27) భౌతికకాయం గురువారం లభ్యమయ్యింది. గంగాప్రసాద్ మృతితో ఆయన స్వగ్రామం సాలూరా మండలం కుమ్మన్‌పల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. పశ్చిమబెంగాల్ సరిహద్దులో భార్యతో గంగాప్రసాద్ నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య శిరీష, ఇద్దరు కుమారులు ఉన్నారు. గంగాప్రసాద్ గల్లంతు వార్తను సైనిక అధికారుల ద్వారా తెలుసుకున్న గంగాప్రసాద్ తమ్ముడు సాయిసుధాకర్, బంధువు దిలీప్ ఘటనా స్థలానికి బుధవారం బయల్దేరారు. గంగాప్రసాద్ భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం లేదా శనివారం ఉదయం కుమ్మన్‌పల్లికి తీసుకువచ్చే అవకాశం ఉంది. కుమ్మన్‌పల్లిలో గంగాప్రసాద్ భౌతికకాయానికి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

**ఇలా జరిగింది..**

సైనికాధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్మీ జవాన్ లాన్స్‌నాయక్ గంగాప్రసాద్, ఇతర సైనికుల బృందం విధి నిర్వహణలో భాగంగా భారత-చైనా సరిహద్దుకు పశ్చిమబెంగాల్ సరిహద్దులోని ఆర్మీ క్యాంప్



నీరడి గంగాప్రసాద్ (ఫైల్)

నుంచి 20 రోజుల క్రితం వెళ్లింది. ఉత్తర సిక్కిం రాష్ట్రంలో తీస్తా నదీ తీరంలో లాచన్ వ్యాలీ వద్ద బుధవారం ఈ సైనికుల బృందం క్యాంప్ ఏర్పాటయ్యింది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత క్లౌడ్ బ్రస్ట్ కావడంతో భారీ వర్షాలకు తీస్తా నదికి భారీ వరద వచ్చింది. దీంతో సైనికులు బసచేసిన ప్రాంతం వరదముంపునకు గురైంది. దీంతో 23 మంది సైనికులు కొట్టుకుపోయారు. గురువారం గాలింపు చేపట్టగా ముగ్గురు విషమ పరిస్థితిలో సజీవులుగా దొరకగా, 16 మంది విగతజీవులై కనిపించారు. మిగతావారి కోసం గాలింపు చేపడుతున్నారు.

**పేద కుటుంబంలో పుట్టి.. ఆర్మీలో ఉద్యోగం సాధించి..**

గంగాప్రసాద్ పేద వ్యవసాయకూలీ కుటుంబంలో 1996 మే 14న కుమ్మన్‌పల్లిలో జన్మించాడు. విద్యాభ్యాసం చేస్తుండగానే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో మూడుసార్లు పాల్గొన్నాడు. చివరిసారిగా ఆర్మీ జవాన్‌గా 2016లో ఎంపికయ్యాడు. గురువారం సాయంత్రం తల్లిదండ్రులకు సమాచారం అందడంతో పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారు.

**బోధన్ ఎమ్మెల్యే షకీల్ దిగ్భ్రాంతి**

ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ ఇకలేరన్న సమాచారం అందడంతో బోధన్ ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ నాయకులు గురువారం దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. గంగాప్రసాద్ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గంగాప్రసాద్ మృతికి బోధన్ ఎంపీపీ చైర్మన్ బుద్దె సావిత్రీ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు గోగినేని నర్సయ్య, బుద్దె రాజేశ్వర్ తదితరులు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**FOR LEASE/RENT**

★1000 Sq.ft కమర్షియల్ స్థలం (గ్రౌండ్ ఫ్లోర్), ఇ.నెం.5-5-255, వివేకానందకాలనీ, ప్రియడిలక్స్ రోడ్, కామారెడ్డి నందు లీజ్/కిరాయికి ఇవ్వబడును. సం॥ 8185975007, 9849567007
NTZ-309190

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**ఉచిత శిక్షణ**

★ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు 18-35 సంవత్సరాలవారు ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన వారికి విజువల్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, డిజిటల్ మార్కెటింగ్‌తోపాటు లైఫ్ సైన్సెస్, సాఫ్ట్‌స్కిల్స్ కోర్సులలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జ్ఞాన సుధా ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డి.శ్రీనివాసరావు తెలిపారు. శిక్షణా కాలంలో హాస్టల్ సౌకర్యం కలదు. ఆసక్తి ఉన్నవారు 7671980899, 9494293610 నెంబర్లలో సంప్రదించాలన్నారు.
NT-317970

**ANAGHA**
స్టాఫ్ కావలెను
టెంపరరీగా (అక్టోబర్ 22 తేదీ వరకు) పనిచేయుటకు డిగ్రీ స్టూడెంట్స్ కావలెను.
సమయం :
10 AM to 10 PM/1PM to 10 PM
Daily 500/-
ఆసక్తిగలవారు ఈ క్రింది నంబర్లకు సంప్రదించండి!
అనఘా షాపింగ్ మాల్
ఆర్.పి. రోడ్, నిజామాబాద్
9666195977, 9618195307

**CHANGE OF NAME**

★I, PADALA NARSA GOUD, R/o. H.No. 13-81/1/A, Sri Ramnagar, Bheemgal, Nizamabad-503 307, TS. Changed My Name as PADALA RAJESHWAR GOUD, S/o. Padala Dasha Goud.
NT-318137

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.